శృంగారకథ

# వైఫ్ స్వాట్ వైఫ్

గెల్లి మహేశ్వరి

పార్కులో కూర్చున్న ప్రకాష్ మాటిమాటికీ టైమ్ చూసుకుంటున్నాడు. అప్పటికి తొమ్మిది గంటల వ్వొస్తూంది. పార్కులో జనం కూడా పల్చబడుతున్నారు. వొక్కక్కరే వెళ్ళిపోతున్నారు.

టైమ్ తొమ్మిదిన్నరయితేగానీ యింటికి వెళ్ళదల్చుకోలేదు ప్రకాష్ ఆఫీసునుంచి ఐదుగంటలకే బయటపడినా రోజూ యిలా యెక్కడో అక్కడ గడిపేసి తను అనుకున్న సమయానికి మాత్రమే యింటికి వెళ్తుతున్నాడు.

ఒకరోజు పార్కులోను, ఇంకోరోజు సినిమాలోనూ, మరో రోజు ఏసెంటరులోనో కాలం గడిపేస్తాడు. అతనిలా చెయ్యటానికి కారణం లేకపోలేదు.

భార్య రేణుకంటే ప్రకాష్‌కు చాలా యిష్టం కానీ ఆవిడి ధోరణి చూస్తే వొళ్ళు మండుతుంది. కొన్నాళ్ళు చెప్పి చూశాడు. అబ్బే అతని మాటలు రేణుకసలు చెవిన పెట్టలేదు.

ఇలాకాదు. రేణుకకు బుద్ధిరావాలంటే కొన్నాళ్ళపాటు రోజూ యింటికి ఆ[illegible]గా వెళ్ళి యేడిపించాలి. అప్పుడుగాని [illegible] రాదు. అని గట్టి నిర్ణయం తీసుకున్నాడు.

ప్రకాష్ కెన్నో సరదాలున్నా రేణుక మాత్రం అతనికి పూర్తిగా వ్యతిరేకమనే చెప్పాలి.

కొన్ని సుఖాలు కావాలనుకున్నప్పుడు, కొన్ని సరదాలు తీర్చుకోవాలను కున్నప్పుడు అతను డబ్బు యెంత ఖర్చయినా లెక్క చెయ్యడు. రేణుకకు అది గిట్టదు. అన్నింటా పొదుపుగా వాడాలంటుంది.

ఒకసారి ఎయిర్ కూలర్ తెచ్చాడు ప్రకాష్. పడకగదిలో పెట్టి స్విచ్ ఆన్‌చేశాడు. చల్లటి గాలి వొంటికి తగలగానే హాయిగా ఫీలయ్యింది రేణుక, మళ్ళీ దానిరేటు తెలిసే సరికి వొళ్ళు మండింది.

"మీకసలు డబ్బు విలువ తెలియదండీ...." అన్నది సీరియస్‌గా

"డబ్బు సంగతి నీకెందుకోయ్ బాగుందా లేదా?"

"ఆ... అంత ఖర్చుచేసి కొన్నాక, బాగుండక ఛస్తుందా...."

"ఎంత చల్లటి గాలివస్తోందో చూడు. అసలే వేసం కాలం గది ఉక్కగా వుంటోంది ఇప్పుడు హాయిగా నిద్రపోవచ్చు కదూ" రేణుకను దగ్గరకు లాక్కుని తమకంగా ముద్దు పెట్టుకోబోయాడు.

రేణుక అతన్ని తోసేస్తూ "చాల్లెండి వెధవ సరసాలని, అందరూ కూలర్స్ వుంటేనే సంసారాలు చేస్తున్నారా? డబ్బును మంచినీళ్ళలా ఖర్చు చేస్తున్నారు. ఇప్పుడు పిల్లలు లేరని యికముందు పుట్టరా....?" ఇంకాయేదో అనబోతుంటే.....

"పుట్టాక ఆలోచిద్దాంలేవోయ్" అంటూనే మళ్ళీ యేం నుత్తె వాయిస్తో కూర్చుంటుందని తన పెదవులతో ఆమె పెదవులు మూసేస్తూ లైటు తీసేసి ఆమె వణువు వణువునా నిమురుతూ ముద్దులతో ముంచెత్తుతూ ఆక్రమించుకున్నాడు.


రేణుకకు ముందు కోపమొచ్చినా అలా చల్లటి గాలిలో భర్త ఆలింగనంలో మేనుపులకరిస్తుంటే తనుకూడా భర్త ప్రేమలో, మోహంలో కరిగిపోయింది. తెల్లవార్లు తన బాహుబంధంలో యిమిడి పోయిన తనకు యెనలేని ఆనందం కలిగించిన భార్య అపురూపంగా కనుపించి మళ్ళీ ఆమెను దగ్గరకు లాక్కోబోతుంటే .... "అమ్మో తెల్లవారిపోయిందండీ...ఛీ..ఛీ.. మీకెప్పుడూ యిదే గోల పాచివాకిలి వూడ్చి ముగ్గెయ్యాలి" అంటూ లేవబోయింది.

"అవన్నీ తరువాత చూసుకోవచ్చు లేద్దూ..." చటుక్కున గుండెల్లోకి యిముడ్చుకోబోతుంటే "అవ్వ...తెల్లారి పోయిక్కూడా యేమిటండీ" అతన్ని వెనక్కుతోసి వెళ్ళిపోయింది రేణుక.

భార్య చివరగా అన్న మాటలతనికి కోపాన్ని తెప్పించాయి. మరీ వోపిక వుడిగిపోయిన అరవై యేళ్ళ మామ్మలా ప్రవర్తిస్తుందేం - బలవంతానయినా రేణుకను గదిలోకి లాక్కొచ్చి తన కోరిక తీర్చుకోగలడు కానీ అది "రేప్" అవుతుందే కానీ ఆనందం మిగలదు, ఎలాగయినా రేణుకను మార్చి తనకిష్టమయినట్లు మలచుకోవాలనుకున్నాడు ప్రకాష్.

ఆ రాత్రిలా వుండాలని చాలాసార్లు యెదురుచూశాడు ప్రకాష్. రేణుక గదిలోకి వస్తూనే ఉస్సురంటూ పక్కమీదికి వాలి నిద్రపోయేది. పనిమనిషిని పెట్టుమంటే అనవసరపు ఖర్చు యెందుకంటుంది. కనీసం యాభై రూపాయలివ్వందే పనిమనిషి రాదు. దాని మీద మరో యాభయి వేసుకుంటే వాయిల్ చీరవస్తుంది. ఎందుకండీ అంత

రేణుకకు ముందు కోపమొచ్చినా అలా చల్లటి గాలిలో భర్త ఆలింగనంలో మేనుపులకరిస్తుంటే తనుకూడా భర్త ప్రేమలో, మోహంలో కరిగిపోయింది. తెల్లవార్లు తన బాహుబంధంలో యిమిడి పోయిన తనకు యెనలేని ఆనందం కలిగించిన భార్య అపురూపంగా కనుపించి మళ్ళీ ఆమెను దగ్గరకు లాక్కోబోతుంటే .... "అమ్మో తెల్లవారిపోయిందండీ...ఛీ..ఛీ.. మీకెప్పుడూ యిదే గోల పాచివాకిలి వూడ్చి ముగ్గెయ్యాలి" అంటూ లేవబోయింది.



డబ్బు పనిమనిషి ముఖాన పొయ్యటం అని రెండుపూటలా యిన్ని అంట్లు ముందు వేసుకుని యెండలో చెమటలు కక్కుతూ కూర్చుంటుంది.

దానికి తోడు ముసలమ్మలా చాదస్తం వొకటి తోమిందే తోముతూ అవి అద్దాల్లా మెరిస్తే కానీ విడిచిపెట్టదు. ఇప్పుడు తోమటాని కెన్నోరకాల పౌడర్లు వస్తుంటే డబ్బుదండుగని అవికొనకుండా ఇంతమట్టి, సోడావేసి అచ్చు అప్పలమ్మలా బరబరమని భార్య అంట్లు తోముతుంటే ఎక్కడలేని కసిపుట్టుకు వస్తుంది ప్రకాష్‌కు.

అలా తోమటం వల్ల రేణుక అరిచేతులు సున్నితత్వం కోల్పోయి చర్మం



మోటుతేలి పగుళ్ళు యేర్పడినా రేణుకకు పట్టదు. ఆ పగుళ్ళలో మట్టిదూరి, సోడావల్ల తెల్లగా పాలిపోయి పాచిపట్టి నట్లుంటాయి.

ప్రకాష్ భార్యచేతులు తన చేతుల్లోకి తీసుకున్నప్పుడు ఆమె చేతుల నుంచి వచ్చే పాచి వాసన కంపరంపుట్టిస్తుంది.

తనుపనిచేసే ఆఫీసులో టైపిస్టు రజనీ చేతులు లేత తమలపాకుల్లా ముట్టుకుంటే కందిపోతాయేమో నన్నట్లుంటాయి. గోళ్ళకు నెయిల్ పాలీష్ వేసుకుంటుందేమో టైపు చేస్తున్నప్పుడామె చేతివేళ్ళు కదులుతుంటే యెంతసేపయినా చూడబుద్ధి వేస్తుందంటాడు. పరాయి ఆడదాన్ని పొగిడితే నయినా రేణుక మారుతుందేమోనని అనుకుంటాడు.

అదేమీ లేకపోగా బుడి బుడి దీర్ఘాలు తీస్తూ "అంతేలెండి పొరుగింటి పుల్లకూర రుచిని వూరికే అన్నారా? అయినా దానివేళ్ళు మీరెందుకు ముట్టుకున్నారూ.... " అని దెప్పటం మొదటుపెడ్తుంది. ఇంక ఆ మర్నాడు గోరింటాకు మళ్ళీ కొంటే డబ్బు ఖర్చనియెదురింట్లో కోసుకువచ్చి అవస్థ పడుతూ అది మెత్తగా నలిగే దాకా గంటన్నర రుబ్బుతుంది.

ఎందుకంత అవస్థ రేణూ, నాతో చెప్తే గోరింటట్యూబు తెచ్చేవాణ్ణిగా అంటాడు ప్రకాష్


"సర్లెండి మీకేం తెలియదు. రుబ్బుతుంటే చెయ్ యెంత చక్కగా పండుతుందో తెలుసా... మీకెంత సేపూ డబ్బు ఖర్చుపెడితే కానీ అందంగా వుండవు." అంటుంది రేణూ

రాత్రివేళల్లో ప్రకాష్ భార్యను దగ్గరకు తీసుకున్నప్పుడతని కాళ్ళామె కాళ్ళకు తగిలేసరికి "అంటూ" గోలపెడ్తుంది.

ఏ ఆడదాని అందాన్నయినా భర్త వర్ణిస్తే యేడుస్తుంది తప్ప అతని దృష్టి తనవేపు మరల్చుకోవాలని ప్రయత్నం చెయ్యదు. అతని మనసు, కోరిక తెలియ చెప్పున్నా అర్థం చేసుకోదు.

అతను బట్టలు చాకలికి వెయ్యమని డబ్బిచ్చినా అవి దాచుకుని మొత్తం బట్టలన్నీ తనే బండకేసి బాదుతూ వుతుకుతుంది. అంతసేపు నీళ్ళల్లో నానేసరికి అరికాళ్ళు, అరిచేతులు వికృతరూపం దాలుస్తాయి.

డబ్బు సంపాదించే వాణ్ణి, యిచ్చే



### తలరాత

ట్వింకిల్‌ఖన్నాకి అక్షయ్‌కుమార్‌తో పెళ్లి ఖాయమయిందన్న వార్త గుప్పుమంది. చిత్రాల నిర్మాతలు ట్వింకిల్ వెంటపడ్డారు. ఈ సినిమాలన్నీ పూర్తవ్వాలంటే కరెక్ట్ షెడ్యూలుగాని వేసుకుంటే డిసెంబరు, నవంబరు మాసాలవరకు పట్టొచ్చు.

అయితే ట్వింకిల్‌కి పెళ్లి మూడ్ తప్ప మరో మూడ్‌లేదు. ఇంకేవరి చెయ్యాలన్నా అది పెళ్లికి సంబంధించింది. అయితే హాబీగా చేయగలుగుతుంది.

కొంతమంది శ్రేయోభిలాషులు మీరు పెళ్లి చేసుకోని తొందరపడుతున్నారేమో... స్టార్‌డమ్ కొంతకాలం మెయింటెయిన్ చేసి పేరు, డబ్బు సంపాదించి ఆతర్వాత పెళ్లి చేసుకోవచ్చు కదా అని ఉచిత సలహా ఇస్తే దానికి సమాధానంగా జీవితం నాది. నిర్ణయం నాది. ఎన్నిచేసినా తలరాతని తప్పించలేం కదా! అంటోంది ట్వింకిల్.

వాణ్ణి నేనుండగా యీ పిచ్చి పొదుపు లన్నీ చేసి సున్నితంగా, సుకుమారంగా వుండాల్సిన శరీరాన్నలా బండబారేట్లు చేసుకుంటావెందుకు రేణూ.. అంటాడు.

ఆఖరికతను మెల్లగా చెప్పినా, కోపంగా చెప్పినా నిర్లక్ష్యంగా తన ధోరణి, పద్ధతులు మార్చుకోలేదు రేణుక.

చెప్పి చెప్పి విసిగి వేసారిన ప్రకాష్ వోరోజు రేణుకతో... "మైడియర్ రేణూ యీ రోజు ఫస్టు తారీఖు, మళ్ళీ ఫస్టు వచ్చేసరికి నువ్వు నీ ధోరణి మార్చుకుని అంటే నాకిష్టమయినట్లు మారకపోతే నీకు నాకు యింతే సంగతులు" సీరియస్‌గా చెప్పాడు ప్రకాష్.

రేణుక బిత్తర పోయిచూసింది.

భయపడకు మీ పుట్టింటికి వెళ్ళి పోదువుగానీ.... నీకు డబ్బుకు కొరతలేకుండా ప్రతినెలా కొంత డబ్బు నీపేర "ఎమ్.వో" చేస్తాను. అక్కడ నువ్వు యెంత మోటుగా తయారయినా, పిచ్చిపేరమ్మలా వున్నా యెవ్వరూ పట్టించుకోరు.

కుసుమ కోమలంగా వుంటావో.... ఎద్దుమొద్దు స్వరూపంలా వుంటావో నిర్ణయించుకో... అన్నాడు.

అయినా ఆర్థిక యిబ్బందులున్న గృహిణులు డబ్బు పొదుపు చేసుకోవటాని కవస్తపడినా అర్థముంది. నీకేం తీపరం, ధర్జాగా సుకుమారంగా వుండమంటే నీకు గిట్టదుగా మరీ నీకు డబ్బే ప్రధానం దానితోనే కాపురం చెయ్యి.

ఇక్కడ నేనో అందమయిన అమ్మాయినీ, నా కోరికల కనుగుణంగా నడుచుకునే అమ్మాయినీ చూసి పెళ్ళి చేసుకుని హాయిగా లైఫ్‌యెంజాయ్ చేస్తాను.

తరువాత జరిగే సంగతి అంటే నేను పెట్టిన నెలరోజుల గడువులో నీవు మారకపోతే సంగతి ముందే ఖచ్చితంగా చెప్పే గడువులో నీవు మారకపోతే సంగతి ముందే ఖచ్చితంగా చెప్పేశాను. ఆఖరి మాట అంటూ వోరగా భార్యవేపు చూశాడు.

అప్పటికే రేణుక వెక్కిళ్ళు పెట్టి యేడుస్తోంది.

జాలివేసి దగ్గరకు తీసుకుని "యిదంతా వుత్తుత్తినే " అని చెప్పాలన్పించినా అలా అయితే యింక యెప్పటికీ మారదని ఫైనల్ వార్నింగ్ యిచ్చేసి ఆఫీసుకు వెళ్ళిపోయాడు.

అప్పట్నుంచీ ఉదయం ఆఫీసుకు వెళ్ళి రాత్రి పొద్దుపోయాక రావటం మొదలుపెట్టి వచ్చాక కూడా భార్య ముఖం కూడా చూడకుండా ముసుగుపెట్టి పడుకుంటున్నాడు.

"అందాన్ని పెంచుకోవాలంటే" చిట్కాలు అని వ్రాసిన పాత వారపత్రికలన్నీ తిరగవేసి తనకు నచ్చినవి, వీలయినవీ చెసి భర్త కోరినట్టే తన అందాన్ని మెరుగు పర్చుకుంది రేణుక

పనిమనిషినీ, చాకలినీ పెట్టుకుంది.

ఆరోజుకు సరిగ్గా నెలయ్యింది రేణుకకు టైమిచ్చి మళ్ళీ ఫస్టు తారీఖు వచ్చేసింది.

ఈ నెలరోజుల్నుంచీ భార్యను క్రీగంట గమనిస్తూనే వున్నాడు ప్రకాష్. ఆమె చెక్కిళ్ళు నిగ్గుతేలి అద్దాల్లా మెరుస్తుంటే కసిక్కిన జామ పండును కొరికినట్లు కొరకాలన్పిస్తోందతనికి. ఇంతకు ముందు కాడలా

వుండేది. ఇప్పుడు పని తక్కువయి కాబోలు కొంచెం బొద్దుగా నవనవలాడుతూ ముద్ద మందారంలా ముద్దులొలుకుతుంటే కసిగా తన బాహుబంధంలో నలిపివేయాలన్పి స్తోందతనికి.

అయినా నిగ్రం వహించి యెదురు చూశాడు. ఇప్పుడు తను తొందరపడితే మళ్ళీ మామూలుగా తయారవుతుందని వూరుకున్నాడు.

ఇంటికి వెళ్ళగానే రేణుక భోజనం వడ్డించబోతుంటే "ఆ గాగు ఆచేతులతో వడ్డిస్తే తినాలంటే డోకు వస్తోందంటాడు. రాత్రిళ్ళు ఆమె తనమీద చెయ్యివేస్తే వాననొస్తోంది. అవతలకు జరుగు" అంటాడు.

ఇప్పుడతను కోరినట్లు రోజుకోరకం టిఫిన్లు వేడివేడిగా టేబుల్‌మీద ప్రత్యక్ష మవుతున్నాయి. లోలోపల మెచ్చుకుంటూనే భార్యను వోరగా పరిశీలిస్తూ తినటం పూర్తిచేస్తాడు.

కొందరాడవాళ్ళు భర్త ముద్దు చేసిన కొద్దీ ఆ ప్రేమనింకా పెంచుకోవాలని ఆశపడ్తారు. కొందరది అలుసుగా తీసుకొని నెత్తికెక్కి కూర్చుంటారు. ఈ రెండో రకానికి చెందినేది రేణుక.

ఎంత కష్టపడిచేసినా నా భర్తనోటి వెంట వొక్క మెచ్చుకోలు మాట రాకపోయే సరికి కోపం ముంచుకొచ్చినా... ఈ బెట్టె న్నాళ్ళో చూద్దామనుకుంది రేణుక.

జరిగినవి నెమరు వేసుకొంటూ గడువు పూర్తయ్యేసరికి హుషారుగా యీలవేసుకుంటూ మల్లెపూలు కొని యింటి దారిపట్టాడు ప్రకాష్, రేణుక వచ్చి తలుపు తీసినా ఆమె వేపయినా చూడకుండా గదిలోకి వెళ్ళగానే అక్కడి ఆర్భాటమంతా చూసి నవ్వుకున్నాడు. అసలిన్నాళ్ళెప్పుడూ రేణుకకు దూరంగా వుండలేదు. ఆమెలో మార్పు రావాలని కాఠిన్యం వహించాడంతే.

స్వాగతం పలుకుతున్నట్లుగా మంచం మీద మల్లెపువ్వులాంటి దుప్పటి పరచి వుండటమే కాక టేబుల్ మీద రక రకాల తినుబండారాలు పెట్టి వుండటం చూసి ఈ రోజుకోసం రేణూ కూడా తనలానే యెదురు చూస్తోందన్న మాట - అని అనిపించగానే అతని మనసానందంతో గంతులు వేసింది.

అయినా బెట్టుగా మంచం మీద ఓ మూలకు నిండుగా దుప్పటి ముసుగు పెట్టి పడుకున్నాడు ప్రకాష్.

మరో ఐదు నిముషాలయ్యేసరికి గాజుల గలగలలు వినిపించటంతో మల్లెలు, సెంటు వాసనలు నాసికా పుటాలనదర గొట్టేస్తుంటే ఆనందాన్నణిచిపెట్టి రాబోయే క్షణాలకోసం ఆత్రపడుతున్నాడతను.

"నన్ను క్షమించరూ... మీరు పెట్టిన గడవు పూర్తయిఇది. మీరు కోరిన రేణుకగా వచ్చాను. పంతం చాలించరూ.... " భర్త కప్పుకున్న దుప్పటి తొలగించి ప్రేమగా అతని చెంపలు మీటుతూ అందిరేణుక.

ఇప్పుడు రేణూ నిమురుతుంటే ఆమె చేతులు మృదువుగా వుండి హాయి కలుగుతోందతనికి. ఇంతకు ముందు పగుళ్ళవలన అరచేతులు గుచ్చుకున్న టుండేవి.

"ఇంకా నామీద కోపమేనా...." భార్య ఆర్తిగా అంటుంటే యింక ఆగలేని ప్రకాష్ చటుక్కునామెను హృదయానికి హత్తుకొని ఆమె అరచేతులను తన చేతుల్లోకి తీసుకుని చూశాడు.

చక్కటి పండెరుపురంగులో వొక చేతితో " వెల్‌కమ్ " అనీ మరో చేతిలో "స్వీట్‌నైట్" అనీ అక్షరాలు పొందికగా వున్నాయి.

వేళ్ళు చక్కగాపండి గోళ్ళు నెయిల్ పాలీషుతో మెరుస్తుంటే వెంటనే రేణూ పాదాలవైపు చూసి ముచ్చట పడిపోయాడు. పసుపు పచ్చని పాదాలమీద గోరింటాకుతో పెట్టిన పారాణితో వున్నాయి.

తలంటి స్నానం చేసి వుండటం చేత కురులు మెత్తగా వున్నాయి. కను బొమ్మల మధ్య చిన్న బొట్టు సింగార్ తిలకంతో పెట్టుకుంది. మల్లెపువ్వులాంటి తెల్లని చీరలో సింపుల్‌గా తనుకోరుకున్నట్లు గానే భార్య కనుపించేసరికి ఉద్రేకంగా యింక యెడబాటు భరించలేనట్లు తన సందిట్లోకి తీసుకున్నాడు. ఆమె అరచేతులు ముద్దాడాడు.

"డబ్బుకన్నా భర్త యిష్టమే మిన్న" అని

"ఓ, మై నా స్వీట్ వైఫ్ ఐ. లౌ,యూ" అంటూ పదే పదే ఆమెను హత్తుకుంటూంటే ఇద్దరికీ అనిపించింది ఆరాత్రే మొదటి రాత్రని, తెల్లారింది కూడా తెలియ లేదు. ■


దాంపత్య సమస్యలకు సత్వర సమాధానాలు



గతంలో మయూరి పత్రికలో పాఠకుల సమస్యలకు సందేహాలకు సమగ్రంగా, సవివరంగా జవాబులిచ్చి సెక్స్ విజ్ఞానాన్ని, వివేకాన్ని అందించిన ప్రముఖ సెక్స్ స్పెషలిస్ట్

డాక్టర్ జైహింద్‌రెడ్డి

మళ్ళీ

దాంపత్య జీవనం శీర్షిక

కొనసాగిస్తున్నారు.

పాఠకులు తమ సమస్యలు ఈక్రింది చిరునామాకు పంపవచ్చు.

మయూరి

సచిత్ర వారపత్రిక

5-5-58/ఎ,

నాంపల్లి స్టేషన్ రోడ్,

హైదరాబాద్ - 500 001